జగిత్యాల రూరల్: దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

మెట్‌పల్లి: ఆరపేటలోని శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, బీఆర్ఎస్ నాయకులు

కోరుట్ల రూరల్: పైడిమడుగులో కేక్ కట్ చేస్తున్న బీడీ కార్మికులు

ధర్మపురి: పట్టణంలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# పండుగలా పుట్టిన రోజు

వెల్గటూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- ఘనంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ బర్త్‌డే
- కేకులు కోసి స్వీట్లు పంచిన బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు
- ఊరూరా వృక్షార్చన, విస్తృతంగా సేవా కార్యక్రమాలు

*జిల్లాలో ఉద్యమనేత, అభివృద్ధి ప్రదాత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు అంబరాన్నంటాయి. సామాజిక సేవ వెల్లువెత్తింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వృక్షార్చన విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరూరా విరివిగా మొక్కలు నాటారు. కేకులు కోసి స్వీట్లు పంపిణీ చేసి, 'హ్యాపీ బర్త్‌డే కేసీఆర్ సర్'.. అంటూ నినదించారు. జన నేత నూరేళ్లు వర్ధిల్లాలంటూ ఆకాంక్షించారు. ఇదే సమయంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేశారు.*

కోరుట్లరూరల్: ప్రజాప్రతినిధులతో కలిసి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి/ధర్మపురి/సారంగాపూర్/రాయికల్/కోరుట్ల/మల్లాపూర్/పెగడపల్లి/కొడిమ్యాల/మేడిపల్లి/వెల్గటూర్/కోరుట్ల రూరల్/ మెట్‌పల్లి రూరల్/గొల్లపల్లి/ధర్మపురి రూరల్, ఫిబ్రవరి 17: మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఆరపేట శివారులో గల శివాలయం వద్ద తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశంలో ముందంజలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణకు మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రావు, ప్రవీణ్, జావీద్, లింగారెడ్డి, సత్యనారాయణ, గంగాధర్, కిశోర్, తిరుపతిరెడ్డి, రవికాంత్, వెంకటేశ్ పాల్గొన్నారు. కోరుట్ల మండలం పైడిమడుగులో బీడీ కార్మికులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పూలతో అభిషేకం చేశారు. అనంతరం బీడీ కార్మికులు కేసీఆర్ సారె కావాలి, మళ్లీ కారె రావాలి.. కేసీఆర్ సారె రావాలి అంటూ ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు వెంకట్రావు, సహకార సంఘాల అధ్యక్షులు జగన్‌మోహన్‌రావు, ఆదిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు మాధురి, గంగమ్మ, బీఆర్ఎస్ నాయకులు సంజీవరెడ్డి, గోపాల్, రాము, తుక్కారాం, దేవయ్య, నర్సయ్య, రవి, కిషన్, బీడీ కార్మికులు పాల్గొన్నారు. అలాగే, ఐర్లాండ్‌లో ఎన్నారై బీఆర్ఎస్ నాయకులు కిరణ్ , పవన్ , నితిన్ , అజయ్ , శ్రవణ్, నవీన్, రామకృష్ణారెడ్డి, రోహిత్, ఉమేశ్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. సారంగాపూర్ మండలం పెంబట్లలోని దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో నిర్వహించిన వేడుకల్లో మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తేలు రాజు, నేరెళ్ల సుమన్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు అనంతుల గంగారెడ్డి, కిషన్, సింగిల్ విండో మాజీ చైర్మన్లు సత్యం రావు, రాజేశం, మాజీ ప్రజాప్రతినిధులు అరుణ్‌కుమార్, సంతోష్, నారాయణ రావు, స్వామి, వెంకటేశ్, రవీందర్, జగన్, నాయకులు ప్రసాద్, ప్రభాకర్, గంగాధర్, తిరుపతి, అరవింద్, నరేశ్, మదన్, మహేశ్, రమేశ్, రాజు, గోపాల కిషన్, అలీమ్, భాస్కర్ నాయక్, సుమన్, వేణు, నవీన్, అనుపురం శ్రీనివాస్, ఫకృద్దీన్, తిరుపతి, వేణు, శంకర్, పవన్, పరమేశ్, చిన్న గంగారెడ్డి, రాజేందర్, శేఖర్, శ్రీనివాస్, సాగర్ పాల్గొన్నారు. రాయికల్ పట్టణంతో పాటు మండలంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్, అనిల్‌కుమార్, శ్రీధర్ రెడ్డి, ఉదయశ్రీ, రత్నాకర్ రావు, మహేశ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సాయికుమార్, రైతుబంధు సమితి మాజీ సభ్యులు వేణు, గంగారం, మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, నాయకులు వెంకటేశ్ గౌడ్, శ్రీను, శ్రీనివాస్, బాబా, సొహైల్, రమాపతి రావు, సంతోష్ రావు, బబ్లూ, శ్రీనివాస్ రావు, వెంకటేశ్ నాయక్, సత్యం గౌడ్, గంగారెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీను, లక్ష్మి, రాజేందర్, మొహిద్, ఎం శ్రీను, వేణు, రాజం, కిరణ్, గంగారెడ్డి, తిరుపతిరెడ్డి, లక్ష్మణ్, రాంరెడ్డి, రాంచంద్రం, మహేశ్, వినోద్, అజ్జు, మోహన్‌నాయక్, శంకర్ నాయక్, గంగాధర్ నాయక్, ఆశాలు, గంగమల్లు పాల్గొన్నారు. మల్లాపూర్ శివారులోని ఓ మిర్చి తోటలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను మహిళా రైతులు, వ్యవసాయ కూలీలు, బీఆర్ఎస్ నేతలు నిర్వహించారు. మహిళలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టడంతో పాటు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ

రాయికల్: కాశీలో భక్తులకు నీళ్ల బాటిళ్లు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు లింగస్వామిగౌడ్, శరత్‌గౌడ్, ప్రేమ్, సతీశ్, భిక్షపతి, రాజేశ్వర్, లక్ష్మణ్, రాజు, నవీన్, నవీన్, జీవన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు, భూమన్న, రమేశ్, గంగాధర్, హన్మంతు పాల్గొన్నారు. ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నంది చౌక్ వద్ద కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో మొక్కలు నాటారు. ధర్మపురి మండలం దొంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బీఆర్ఎస్ యూత్ నాయకులు మహేశ్, అరవింద్, ప్రశాంత్, రమేశ్, రాజు, వంశీ నోట్‌బుక్స్, చాక్లెట్లు పంపిణీ చేశారు. బుగ్గారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్, నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేశ్, మాజీ కౌన్సిలర్లు విజయలక్ష్మి, అశోక్, వేణు, యూనుస్, కార్తీక్, బీఆర్ఎస్ నాయకులు శేఖర్, రాజేశ్, శ్యాంసుందర్, లక్ష్మణ్, శేఖర్, నరేశ్ పాల్గొన్నారు. పెగడపల్లిలోని అంబేద్కర్ కూడలి వద్ద బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, సంబురాలు జరుపుకొన్నారు. వెల్గటూర్‌లోని అంబేద్కర్ కూడలి వద్ద, ఎండపల్లి మండలం రాజారాంపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జగన్, రాంచందర్, జగదీశ్వర్‌గౌడ్, తిరుపతి గౌడ్, వెంకటేశ్, భరత్‌కుమార్, స్వామి, నారాయణ, నర్సయ్య, వెంకటేశ్, సత్యం, సునీల్, తిరుమల్, రాజు, సత్యం, మహేశ్, రాజ్‌కుమార్, బుచ్చిలింగం, పరందాములు, వెంకటేశ్, జగన్ మోహన్‌రెడ్డి, సతీశ్, రాజిరెడ్డి, తిరుపతి, జానీ, సంజీవ్ యాదవ్, రాజయ్య, నర్సయ్య, మహేందర్ పాల్గొన్నారు. కొడిమ్యాల మండలం చింతలపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. హిమ్మత్‌రావుపేటలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు కృష్ణారావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశం గౌడ్, నాయకులు మహిపాల్, స్వామి, మల్లయ్య, విద్యాసాగర్‌రావు, గంగరాజం పాల్గొన్నారు. మల్యాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మొక్కలు నాటారు. స్థానిక దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ సాగర్ రావు, మధుసూదన్‌రావు, మాజీ సర్పంచులు తిరుపతిరెడ్డి, రవివర్మ, కుమారస్వామి, తిరుపతిరెడ్డి, మల్లేశంగౌడ్, అనిల్‌రెడ్డి, భూపతిరెడ్డి, మల్లారెడ్డి, హజార్, రియాజ్, దేవరాజం, గడ్డం రాజేశ్వర్‌రెడ్డి, దశరథం, గంగాధర్‌గౌడ్, మహేశ్‌గౌడ్, తిరుపతిగౌడ్, చిన్న దుర్గయ్య, మల్లారెడ్డి, అరుణ్, చందు, సంజీవ్, నర్సయ్య, రవి, రాజమల్లు పాల్గొన్నారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో నిర్వహించిన వేడుకల్లో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, మాజీ ఎంపీపీ దొన కంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు, మాజీ ప్రజాప్రతినిధులు సంపత్‌కుమార్, లక్ష్మీరాజం, భూమేశ్‌గౌడ్, మకిలి దాస్, వినోద, విజయసాగర్, లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్, కేడీసీసీబీ డైరెక్టర్ రమేశ్‌రెడ్డి, నాయకులు అజీమొద్దీన్, గణేశ్, కృష్ణ పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం ఆత్మకూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు తిరుపతి, అంజయ్య, నవీన్‌రెడ్డి, రాజారాం, మహిపాల్, రాజిరెడ్డి, తిరుపతి, లక్ష్మణ్ పాల్గొన్నారు. గొల్లపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కాశీలో యాత్రికులకు బీఆర్ఎస్ రాయికల్ మండల నాయకులు వాటర్ బాటిల్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లిపూర్ సింగిల్ విండో చైర్మన్ రాజలింగం, లక్ష్మణ్, గణేశ్, గంగాధర్, భారీ, మల్లేశం, కాంతయ్య, రాజేశం, సాయిలు, కిషన్ పాల్గొన్నారు.

### సారె కావాలి.. సీఎంగా కేసీఆర్ కావాలి..

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 17: సారె కావాలి.. సీఎంగా కేసీఆర్ కావాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని జగిత్యాలలోని కోదండ రామాలయంలో మాజీ మంత్రి రాజేశం గౌడ్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రంలో పండ్ల పంపిణీ, వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. మాజీ మంత్రి రాజేశం గౌడ్ మాట్లాడుతూ, కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారన్నారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, కేసీఆర్ పదేళ్ల పాలన సువర్ణాక్షరాలతో లిఖిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, గట్టు సతీశ్, ఆనంద్ రావు, గంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ శీలం ప్రియాంక-ప్రవీణ్, మాజీ ప్రజాప్రతినిధులు మహేశ్, అవారి శివకేసరి బాబు, దేవేందర్ నాయక్, లక్ష్మణరావు, ప్రవీణ్, రాజన్న, శంకర్, గంగారం, అంజన్న, ఆసిఫ్, ఆనంద్ రావు, వెంకటేశ్వర్ రావు, చింతా గంగాధర్, గంగాధర్, కిశోర్, శ్రీనివాస్, లక్ష్మణ్, సన్నీత్ రావు, హరీశ్, కమలాకర్ రావు, గంగారెడ్డి, ప్రతాప్, రిజ్వాన్, ప్రణయ్, భారత్ పాల్గొన్నారు.

కోరుట్ల: ఐర్లాండ్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొడిమ్యాల: చింతలపల్లిలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


కొడిమ్యాల: మొక్క నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

సారంగాపూర్: దుబ్బ రాజన్న ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు


సారంగాపూర్: బీర్‌పూర్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

పెగడపల్లి: మండల కేంద్రం లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాయికల్: మండల కేంద్రం లో..

వెల్గటూర్: రాజారాంపల్లిలోని వివేకానంద చౌరస్తా వద్ద..

ధర్మపురిరూరల్: బుగ్గారం మండల కేంద్రంలో..

మేడిపల్లి: వెంకట్రావుపేటలోని వేంకటేశ్వర శివాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొడిమ్యాల: కొండగట్టులో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గొల్లపల్లి: మండల కేంద్రంలో..


మెట్‌పల్లి రూరల్: ఆత్మకూర్‌లో..

మేడిపల్లి: మండల కేంద్రంలో..

## వరద కాలువను జీవనదిగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

వరదకాలువ వద్ద కేసీఆర్ చిత్రపటానికి జలాభిషేకం చేస్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

కథలాపూర్, ఫిబ్రవరి 17: వరద కాలువను జీవనదిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దుంపేట గ్రామ శివారులో గల వరద కాలువ ఒడ్డున కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి వరదకాలువ జలాలతో జలాభిషేకం చేశారు. అంతకుముందు కథలాపూర్ బస్టాండ్ వద్ద సోమవారం కేక్ కట్ చేసి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లోక బాపురెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్‌తోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు గుండారపు గంగాధర్, వర్ధినేని నాగేశ్వర్‌రావు, గండ్ర కిరణ్‌రావు, కల్లెడ శంకర్, నాంపెల్లి లింబాద్రి, ఎండీ రఫీ, సోమదేవేందర్‌రెడ్డి, మిట్టపెల్లి గంగారెడ్డి, చీటి విద్యాసాగర్‌రావు, గోదావరి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బాపు కేసీఆర్ చల్లంగా ఉండాలి

కోరుట్ల, ఫిబ్రవరి 17: రాష్ట్ర ప్రజల కలను సాకారం చేసేందుకు ప్రాణాన్ని పణంగా పెట్టిన తెలంగాణ బాపు కేసీఆర్ చల్లంగా ఉండాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. సబ్బండ వర్గాలు మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే సంజయ్‌తో పాటు 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణను కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేశ్, ఫహీం, చీటి వెంకట్రావు, బట్టు సునీల్, సజ్జు, పేర్ల సత్యం, వనతడుపుల అంజయ్య, నగేశ్, బాబా, పొట్ట సురేందర్, నత్తి రాజ్‌కుమార్, అతిక్, అమేర్, అస్లాం, జాల వినోద్‌కుమార్, జేడీ సుమన్, రాజశేఖర్‌రెడ్డి, చిత్తరి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## బీర్‌పూర్ జాతరలో చిన్నారి మిస్సింగ్

- చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

సారంగాపూర్, ఫిబ్రవరి 17: బీర్‌పూర్‌లో సోమవారం సాయంత్రం నిర్వహించిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జాతరలో ఓ చిన్నారి రథం వద్ద తప్పిపోయి ఏడుస్తూ కనిపించడంతో సిబ్బంది చిన్నారిని దగ్గరకు తీసుకున్నారు. ఓ చిన్నారి తప్పిపోయిందని తల్లిదండ్రులు రథం వద్దకు రావాలని చుట్టు పక్కల సమాచారం అందించారు. పాప కోసం ఎవరు రాకపోవడంతో చిన్నారిని ఎస్ఐ కుమార స్వామికి అప్పగించారు. పోలీస్ క్యాంపు వద్దకు చిన్నారి బంధువులు చేరుకుని తమ పాప అని చెప్పడంతో ఎస్ఐ కుమార స్వామి వారిని విచారించి చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, పోలీసులు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల బారులు

సారంగాపూర్, ఫిబ్రవరి 17: సారంగాపూర్ సహకార సంఘ గోదాం వద్ద సోమవారం రైతులు యూరియా కోసం బారులు తీరారు. యూరియా మళ్లి వస్తుందో రాదోనని ఆందోళనతో ముందే గోదాముల వద్ద ఉన్న యూరియాను రైతులు తీసుకుంటున్నారు. ఈ విషయమై సహకార సంఘ సీఈవో శివకుమార్ అడుగగా యూరియా కొరత లేదని, రైతులే మళ్లి వస్తుందో రాదోనని గోదాముల వద్దకు వస్తున్నారని అన్నారు. అందరికీ రావాలనే ఉదేశంతో ఒక్కో రైతుకు 3 చొప్పున యూరియా బస్తాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 400 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు చెప్పారు. మంగళవారం మరికొంత యూరియా రానున్నట్లు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ అనిల్ సూచించారు. ఇబ్రహీంపట్నంలో సోమవారం ఆయన వాహనాలను తనిఖీ చేశారు. మండల కేంద్రానికి చెందిన ముక్కెర శ్రీకాంత్ తన బుల్లెట్‌కు సైలెన్సర్ అదనంగా ఏర్పాటు చేయడంతో తీయించారు. ఏఎస్ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, సాదునాయక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

కథలాపూర్, ఫిబ్రవరి 17: కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన మంతెన ప్రవీణ్(17) అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రవీణ్ కొన్ని నెలలుగా బంధువుల గ్రామంలో ఉండేవాడు. ఇటీవల స్వగ్రామానికి వచ్చాడు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కుటుంబసభ్యులు సూచించడంతో మనస్తాపానికి గురైన ప్రవీణ్ సోమవారం సాయంత్రం తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ప్రవీణ్ మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని మృతుడి తల్లి మంజుల ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

## ఆర్థిక సాయం

రాయికల్, ఫిబ్రవరి 17: రామాజీపేట గ్రామానికి చెందిన మైస ప్రశాంత్ ఇటీవల మృతి చెందాడు. అతనితో చదువుకున్న పదో తరగతి బ్యాచ్ మిత్రులు రూ. 20,000 సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఇక్కడ ఎనుగంటి రాజు, రవి, మట్టిమల్ల శ్రీనివాస్, తిరుమల నరేశ్, రాజశేఖర్, కంటే నవీన్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన మాజీ ప్రజాప్రతినిధులు

*తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ను హైదరాబాద్‌లో సోమవారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.*

-కథలాపూర్, ఫిబ్రవరి 17

## కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 17: జగిత్యాల రూరల్ మండలంలోని తహసీల్ కార్యాలయంలో సోమవారం ఐకేపీ, ప్యాక్స్ సిబ్బందితో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, రాబోయే యాసంగిలో ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేయాల్సిన మౌళిక వసతులు, కేంద్రాల్లో సరిపడా స్థలం, కరెంట్ సౌకర్యం, తూర్పారా పట్టే యంత్రాల ఏర్పాటు, డేటా నమోదు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నాయబ్ తహసీల్దార్ కార్తీక్ రెడ్డి, ఏపీఎం గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్‌మిల్లు తనిఖీ

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 17: మండలంలోని కోనరావుపేటలో గల ఓ రైస్ మిల్లును ఆర్డీవో శ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ లత ఆదేశాల మేరకు రైస్‌మిల్లును తనిఖీ చేసి, సీఎంఆర్ ధాన్యం నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ఇక్కడ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ ఉమేశ్ ఉన్నారు.